బెదిరింపులు మానుకోవాలి

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అమరేందర్

- **అదనపు కలెక్టర్ అమరేందర్**

నాగర్కర్నూల్, మార్చి 17 : కలెక్టరేట్‌కు ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 25 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో దరఖాస్తులను స్వీకరిస్తూ సమస్యలను తెలుసుకున్నారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వివిధ శాఖల్లో ప్రజలు దరఖాస్తులతో పరిష్కారాన్ని కోరుతూ ఫిర్యాదులు చేస్తారని వాటిపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

పోలీసు ప్రజావాణికి పది ఫిర్యాదులు

ఫిర్యాదులను అందుకుంటున్న డీఎస్పీ శ్రీనివాస్

నాగర్కర్నూల్‌టౌన్, మార్చి 17 : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం పది ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పది ఫిర్యాదు దారులు వచ్చారు. డీఎస్పీ శ్రీనివాస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

బాలల హక్కులపై అవగాహన ఉండాలి

- **డిప్యూటీ చీఫ్ లీగల్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య**

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నాగర్కర్నూల్, మార్చి 17 : బాలలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ చీఫ్ లీగల్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య సూచించారు. సోమవారం తెలకపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం గురించి అవగాహన కల్పించారు. బాలల హక్కుల గురించి వివరిస్తూ ప్రతిఒక్కరూ పాఠశాలకు వచ్చి చదువుకోవాలన్నారు. బాల బాలికలందరూ ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, లీగల్ వాలంటీర్లు బాల స్వామి, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మాట్లాడుతున్న డీఈవో రమేశ్

- **డీఈవో రమేశ్**

చారకొండ, మార్చి 17 : విద్యార్థులు పది పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని చారకొండ, జూపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో రమేశ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను ఎదుగుతారని చెప్పారు. విద్యార్థులకు పది పరీక్షలు తొలి మెట్టు అని నిర్భయంగా పరీక్షలు రాయాలని సూచించారు. జూపల్లిలో కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించారు. అనంతరం చారకొండకు చెందిన లక్ష్మయ్య గౌడ్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఝాన్సీ రాణి, జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి, ఏఎంవో షర్ఫొద్దీన్, ఎస్సీఆర్టీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమకాలిన పరిజ్ఞానం అవసరం : ఎస్సై

పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎస్సైలు

కల్వకుర్తి, మార్చి 17 : సమకాలిన పరిజ్ఞానం ఉంటే పోటీ పరీక్షలలో సునాయాసంగా విజయం సాధించవచ్చని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎలికట్ట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మనసేవా సమితి ఆధ్వర్యంలో పరీక్షాప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై అమరేందర్‌రెడ్డి, హెచ్ఎం రవీందర్‌నాయక్, ఉపాధ్యాయులు నరేశ్, మనసేవా సమితి అధ్యక్షుడు వేణుగోపాలచారి, సభ్యులు రవీందర్‌రెడ్డి, కేశవులు, సందీప్, రమేశ్ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఇసుక, ఎర్రమట్టి తరలింపులను అరికట్టాలి

తాసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంట్లవెల్లి, మార్చి 17 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇసుకను, అదేవిధంగా మండల కేంద్ర వైపు పెంట్లవెల్లి సమీపంలో ఎర్రమట్టిని అభివృద్ధి పేరిట అక్రమ తరలింపును అరికట్టాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణిలో తాసీల్దార్ జయశ్రీకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. గత నాలుగు నెలల నుంచి మండల కేంద్రం సమీపంలోని కంచెగుట్ట నుంచి టిప్పర్ల ద్వారా రాత్రిం బవళ్ళు సుమారు 40నుంచి50 వాహనాలతో పెంట్లవెల్లి గ్రామం మీదుగా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నారని విమర్శించారు. మట్టి తరలింపుతో గుట్టలు అదృశ్యమవుతున్నాయని ఆయన మండిపడ్డారు. తక్షణమే స్పందించి ఇసుకతో పాటు ఎర్రమట్టి అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్‌హుస్సేన్, సుమన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

- **డీఎంహెచ్‌వోకు ఆశ కార్యకర్తలు వినతి**

నాగర్కర్నూల్‌లో డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

నాగర్కర్నూల్ రూరల్, మార్చి 17 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు ఆశ వర్కర్లకు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానుద్దేశించి రామయ్య మాట్లాడుతూ.. ఆశలకు 18వేలు వేతనం ఇవ్వాలని 19నజరుగుతున్న బడ్జెట్ సందర్భంగా ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఎంహెచ్‌వో అందజేశారు. గతంలో సర్వే చేయించిన లెప్రసీ, పల్స్‌పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సువర్ణ, గౌరమ్మ, లక్ష్మీ, జయశ్రీ, శోభ, అమీనా, మాణిక్యమ్మ, శ్రీదేవి, శివమ్మ, వెంకటమ్మ, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి..

కల్వకుర్తి రూరల్, మార్చి 17 : ఆశ కార్యకర్తల న్యాయ సమ్మత వైఖ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లాధ్యక్షుడు ఆంజనేయులు, ఆశలు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ ఇబ్రహీంకు వినతి డివిజన్ అధ్యక్షురాలు రఫికాసుల్తానా, సుభద్ర, భాగ్యలక్ష్మి, అంజమ్మ, సరోజ, ఉసేనమ్మ, హసీనా, శైలజ, సదాలక్ష్మి. పర్వీన్ తదితరులు ఉన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మార్చి 17 : ఆశవర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి చెన్నమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలోని తాసీల్దార్ శ్రీరాములుకు డిమాండ్ల వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వసుంధర, కృష్ణవేణి, జయమ్మ, పార్వతి, శ్రీనిధి ఉన్నారు.

ఉప్పునుంతలలో

ఉప్పునుంతల, మార్చి 17 : ఆశవర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రంలో తాసీల్దార్ ప్రమీలకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమం లో ఆశ యూనియన్ కార్యకర్తలు గెల్వమ్మ, వెంకటమ్మ, సుగుణమ్మ, రవి పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 17 : ఆశవర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ మురళీమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు ధర్నాను ఉద్దేశించి బాల స్వామి మాట్లాడారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 17: ఆశలు సమస్యలు పరిష్కరించాలని, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్ల కూడిన వినతిపత్రాన్ని ఏవో భరత్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, గౌరమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

చారకొండలో...

చారకొండ, మార్చి 17 : ఆశ కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తాసీల్దార్ సునితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్యవతి, వాలియా, విద్యారాణి, సానా, శివలీల, అలివేలు, యాదమ్మ, రజియా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

చారకొండలో తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

బిజినేపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

కల్వకుర్తి తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశలు

కొల్లాపూర్‌లో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

కారు అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

బిజినేపల్లి, మార్చి 17 : కారు అదుపుతప్పి ఇద్దరికి గాయాలైన ఘటన మండల కేంద్రం సమీపంలో హైదరాబాద్‌కు వెళ్లే దారిలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇప్పలపలి గ్రామ పంచాయతీ పరిధిలో హనుమాన్‌తండాకు చెందిన సత్యంనాయక్ అతని భార్య తులసిలు కారులో తిమ్మాజిపేట నుంచి బిజినేపల్లి వైపు వెళ్తుండగా కారు అదుపుతప్పి రోడ్డు పక్కలోకి దూసుకు వెళ్లడం జరిగిందన్నారు. దీంతో కారులో వీరికి గాయాలయ్యాయని తెలిపారు. మండల కేంద్రంలోని ఓ దవాఖానకు చికిత్స నిమిత్తం తరలి వెళ్లినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెద్దకొత్తపల్లి, మార్చి 17: మండలంలోని దేవుని తిమ్మాలపూర్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలైనట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. ఘటనకు సంబంధించి వివరాలిలా.. పెద్దకార్పములకు చెందిన సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజు తన భార్య, కుమారుడితో కలిసి వనపర్తికి వెళ్తుండగా దేవుని తిమ్మాలపూర్ సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి కింద పడటంతో రాజు భార్య అనుషకు తీవ్ర గాయాలు కావడంతో నాగర్కర్నూల్ దవాఖానకు తరలించగా అక్కడే చికిత్స పొందుతూ.. సోమవారం మృతి చెందిందట్లు తెలిపారు. మృతురాలి తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

వంగూరు, మార్చి 17 : మండలంలోని ఉల్పర సమీపంలోని దుందుభీ వాగు నుంచి సోమవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించి కేసున మోదుచేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ట్రాక్టర్ కొండారెడ్డిపల్లికి గ్రామానికి చెందిందని ఎస్సై పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపర వైఖ చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేందర్ హెచ్చరించారు.

మద్యంతాగి వాహనాలు నడపరాదు

బల్మూర్, మార్చి 17 : మద్యం తాగి వాహనాలను నడపరాదని ఎస్సై రమాదేవి అన్నారు. సోమవారం బల్మూర్-అచ్చంపేట- లింగాల ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనాలను మైనర్లకు ఇవ్వరాదన్నారు. ఆమెవెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీని పరామర్శించిన ఎంపీడీవో

బల్మూర్, మార్చి 17 : మండల కేంద్రానికి చెందిన దాసరి రామ స్వామి (48) అనే ఉపాధికూలీ పనులు చేస్తుండగా ఫిట్స్ రావడంతో వెంటనే సిబ్బంది సోమవారం అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో రాఘవులు, ఏపీవో సువర్ణ, నాయకులు వెంకట్‌రెడ్డి దవాఖానకు వెళ్లి ఉపాధికూలీని పరామర్శించారు. ఈ సందర్భంగా అరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఆవాజ్ జిల్లా కన్వీనర్‌గా సలీం

నాగర్కర్నూల్ రూరల్, మార్చి 17 : జిల్లా ఆవాజ్ మైనారిటీల సంక్షేమ సంఘం జిల్లా నూతన కన్వీనింగ్ కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్, నాయకులు అబ్దుల్‌ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కన్వీనర్‌గా ఎండీ సలీం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిధులు కేటాయించాలి

కల్వకుర్తి రూరల్, మార్చి 17 : ఈనెల 19న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో ఎస్సీ జనాభా దామాషా ప్రకారం నిధులను కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో కల్వకుర్తి డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, వెంకటయ్య, శ్రవణ్, రాజేశ్, శివ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అండర్-14 ఫుట్‌బాల్‌లో ప్రతిభ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టునుంచి పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

నాగర్కర్నూల్ టౌన్, మార్చి 17 : రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సీఎన్ఆర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-14 ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలను ఈనెల 14,15,16 తేదీల్లో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించగా ఉమ్మడి జిల్లాల తరపున పది టీమ్‌లు పాల్గొన్నాయి. ఇందులో ఫైనల్‌కు హైదరాబాద్-మహబూబ్‌నగర్ జట్లు పోటీపడగా మహబూబ్‌నగర్ జట్టు రెండవస్థానంలో నిలిచింది. ఈ టీమ్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు తరపున నాగర్కర్నూల్ సీఎన్ఆర్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి యక్షిత్, 7వ తరగతి విద్యార్థి త్రిశులేశ్వర్ టీమ్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఫౌండర్ భాస్కర్‌రావు, చంద్రకళ, ప్రిన్సిపాల్ నర్సింహా మూర్తి, యాజమాన్యం ఫసియోద్దీన్, వెంకటేశ్వర్‌రావు, పీఈటీలు నరేశ్, ఆనంద్, సత్యనారాయణ, క్రీడా భిమానులు అభినందించారు. కార్యక్రమంలో గోపి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఇళ్లస్థలాలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

పెంట్లవెల్లి, మార్చి 17 : నిరు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. గత 20ఏండ్లుగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలలన్నారు. మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 22, 27లో 14ఎకరాల 39 గుంటల భూమిని కొనుగోలు చేసిందన్నారు. నేటీవరకు ఆ భూమిని ఇళ్లు లేని నిరుపేదలకు పంచి పెట్టకపోవడం తగదని ఆయన విమర్శించారు. అదేవిధంగా జటప్రోల్ గ్రామంలోని సర్వే నేంబర్ 177లో ఉన్న ప్రభత్వ భూమిని సైతం ఆ గ్రామంలోని పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఈశ్వర్, మండలనాయకులు హనుమంతు, ఉన్నారు.

వర్గీకరణ వాయిదాకు రేవంత్‌సర్కార్ కుట్ర

రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అచ్చంపేట టౌన్, మార్చి 17 : వర్గీకరణను వాయిదా వేయడానికి రేవంత్ సర్కార్ కుట్ర చేస్తున్నదని ఎమ్మార్పీఎస్ తాలుకా ఇంచార్జి సాంబశివరావు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రిలేనిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను అన్ని ఉద్యోగ నోటిఫికేషన్‌లకు వర్తింపజేయాలన్నారు.కార్యక్రమంలో సౌట కాశీం, మహేశ్, కొయ్యల వెంకటయ్య, అంజనేయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

పెంట్లవెల్లి, మార్చి 17 : ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టభద్రత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు ఆరోరోజు సోమవారం కొనసాగాయి. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు రాముడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కాలయాపన చేస్తూ... మాదిగలను మభ్యపెడుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో కుర్మయ్య, బత్తినిరాము, వెంకటేశ్, నాగార్జున్ పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు కొనసాగిస్తాం..

కోడేరు, మార్చి 17: మాదిగలకు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిసోమనాథ్, వెంకట స్వామి పాల్గొన్నారు.

రిలేనిరాహార దీక్ష వద్ద మాట్లాడుతున్న రాముడు

వీడ్కోలు సమావేశంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

కల్వకుర్తి, మార్చి 17 : కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోని ఊర్కొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు రంగరాజన్, ఉపాధ్యాయులు శ్రీశైలం, జగదీశ్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్చడం తగదు

నాగర్కర్నూల్‌టౌన్, మార్చి 17 : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్చడం తగదని వాసవి యువసేన అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని వాసవి యువ సేన ఆధ్వర్యంలో గాంధీపార్క్ దగ్గర మహాత్మాగాంధీకి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రమోద్, నారాయణ, నందు పాల్గొన్నారు.

పీజీ కళాశాల విద్యార్థుల ఎంపిక

కొల్లాపూర్ రూరల్, మార్చి 17: పీజీ కళాశాల విద్యార్థులు దేశ వ్యాప్తంగా నిర్వహించిన యూజీసీ నెట్ యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ ఢిల్లీ వారు నిర్వహించిన టెస్ట్‌లో విద్యార్థులు సింధూజ, సంధ్యశ్రీ, చంద్రకాంత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మార్క్ పోలోనీయస్ విద్యార్థులను అభినందించారు.

కంటి అద్దాల పంపిణీ

తాడూరు, మార్చి 17 : విద్యార్థుల సమగ్ర కంటి పరీక్షల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి సోమవారం విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలోని 5వతరగతి నుంచి 12వ తరగతి వరకు 50,780విద్యార్థులను పరీక్షించి 1893 విద్యార్థినీ విద్యార్థులకు దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొగ్రామ్ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్, మేనేజర్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

కోడేరు మార్చి 17: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి నర్సింహా విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన ప్రజలతో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.

కల్వకుర్తి డిపోకు 16 కొత్త బస్సులు.

కల్వకుర్తి, మార్చి 17 : కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు 16 కొత్త బస్సులు మంజూరైనట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1000 కొత్త బస్సులను కేటాయించడంలో భాగంగా కల్వకుర్తి డిపోకు 16 ఆర్టీసీ బస్సులను కేటాయించారు. కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు కేటాయించడంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముమ్మరంగా ఈజీఎస్ పనులు

ఉప్పునుంతల, మార్చి 17 : మండలంలోని అయ్యవారిపల్లిలో సోమవారం ఈజీఎస్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు మాట్లాడుతూ.. జాబ్‌కార్డు కల్గిన ప్రతిఒక్కరూ 100 రోజు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌రెడ్డి, కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

అమ్రాబాద్, మార్చి 17 : పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు స్థానిక పోలీస్ కానిస్టేబుల్ వెంకటేశ్ పరీక్షా సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ పెయింటింగ్

కల్వకుర్తి, మార్చి 17 : సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా హెల్త్‌సెంటర్ ప్రహరీగోడకు పరిశుభ్రతకు సంబంధించిన పెయింటింగ్‌లు వేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భవనాల గోడలకు స్వచ్ఛ సర్వేక్షన్ పేయింటింగ్‌లే వేయిస్తామని కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు.

భగత్‌సింగ్ కాలనీ అధ్యక్షుడిగా జంగయ్య

కల్వకుర్తి, మార్చి 17 : కల్వకుర్తి మున్సిపాలిటీ భగత్ సింగ్‌కాలనీ అధ్యక్షుడిగా న్యాయవాది జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నిక యారు. సోమవారం కాలనీవాసులు సమావేశాన్ని నిర్వహించుకున్నారు. సమావేశంలో కాలనీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.